నీలగిరి నిత్యపద్యం
ఆటవెలది

చేదబావిలోన చే తాడు గుంజుతూ
నీటినొసగెనంట నాటి జనులు
మీటనొక్కి నేడు మిద్దెమీదికి గూడ
తెచ్చుకొనిరి గదర తెలివితోడ

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు

# నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 110 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | 19-7-2025 | పేజీలు -8 | వెల: రూ. 5.00


## రాసిపెట్టుకో మరో పదేళ్లు

పాలమూరు ప్రాజెక్టులను పూర్తిచేసి చూపిస్తా

# మాదే అధికారం

## ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం



- రాయలసీమ లిఫ్టు చంద్రబాబు రద్దు చేసుకోవాల్సిందే
- పాలమూరును పచ్చగా చేసి చూపించే బాధ్యత తీసుకున్నా
- హామీలను నెరవేరుస్తున్నాం
- మహిళలను కోటీశ్వరులను చేసే పనిలో ఉన్నాం
- ఎస్సీ వర్గీకరణను అమలు చేసి చూపాం
- కొల్హాపూర్ పర్యటనలో సీఎం రేవంత్ ఉద్ఘాటన

**కొల్హాపూర్,జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పదేళ్లపాటు తానే అధికారంలో ఉంటానని, పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేయడంలో తన నిబద్ధతను ప్రకటించారు. ఈ ప్రాజెక్టుతోపాటు- దిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును -మిగతా 2 లో



## నేను లోకేశ్‌ను కలవలేదు..

# కానీ కలిస్తే తప్పేంటి?

### మేం ఇద్దరం కూడా ఫ్రెండ్లీగా ఉంటాం



- లోకేశ్ నీలాగా ఏమైనా అంతర్ రాష్ట్ర దొంగనా..?
- లోకేశ్ నీలాగా ఏమైనా సంచులు మోసినోడా..?
- లోకేశ్ నీలాగా ఏమైనా చదువు రానోడా..?
- సీఎం రేవంత్‌ను సూటిగా ప్రశ్నించిన కేటీఆర్

**ఖమ్మం జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఏపీ మంత్రి నారా లోకేశ్‌ను కలవలేదు.. కానీ కలిస్తే తప్పేంటి..? అని సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. నీకేం నొచ్చిందని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.నేను అర్ధరాత్రి పోయి లోకేశ్‌ను కలిసానట. మేం ఏం జేసిన బాజాప్తా చేస్తాం. బేజాప్తా చేయాల్సిన కర్మ మాకు లేదు. అయినా నాకు తెల్వక అడుగుతా.. లోకేశ్ నీలాగా ఏమైనా అంతర్ రాష్ట్ర దొంగనా..? లోకేశ్ నీలాగా ఏమైనా సంచులు మోసినోడా..? లోకేశ్ నీలాగా ఏమైనా చదువు రానోడా..?-మిగతా 2 లో



## పదేళ్లుగా మా బావను

# వెంటాడుతున్నారు

- రాబర్ట్ వాద్రాపై కేసులో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
:గత పదేళ్లుగా ఈ కేంద్ర ప్రభుత్వం తన బావ రాబర్ట్ వాద్రాను మోడీ ప్రభుత్వం వెంటాడుతూనే ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దురుద్దేశంతో, రాజకీయ కక్షతో పెట్టిన ఈ కేసును ఎదుర్కొనేందుకు రాబర్ట్ వాద్రా, ప్రియాంకల కుటుంబానికి తాను అండగా ఉంటానని రాహుల్ హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వీటిని తట్టుకునే ధైర్యం వారందరికీ ఉందని, నిజం ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఓ భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడిన కేసులో రాబర్ట్ వాద్రా పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీటు దాఖలు చేసింది. తెలిసిందే. దీనిపైనే శుక్రవారం రాహుల్ ఎక్స్ వేదికగా స్పందించారు. గత పదేళ్లుగా ఈ ప్రభుత్వం తన బావను వెంటాడుతూనే ఉందని రాహుల్ మండిపడ్డారు. ఈ తాజా ఛార్జిషీటు కూడా ఆ కోవకు చెందినదేనని విమర్శించారు. హరియాణాలోని -మిగతా 2 లో



## జలవివాదాలపై విషం

# చిమ్ముతున్న బీఆర్ఎస్

- సమస్య పరిష్కారానికి కేంద్రం కట్టుబడి ఉంది
- ఫోన్ ట్యాపింగ్‌తో జల్సాలు చేసిన కేసీఆర్
- విరుచుకుపడ్డ కేంద్రమంత్రి బండి

**జనగామ, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జలవివాదాలు పరిష్కరించాలని కేంద్రం చొరవ తీసుకుంటే బిఆర్ఎస్ విషం చిమ్ముతోందని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. -మిగతా 2 లో



## హైదరాబాద్‌లో

# పలు ప్రాంతాల్లో భారీ వర్షం

### లోతట్టు ప్రాంతాలు జలమయం

**హైదరాబాద్,**
నగరంలో శుక్రవారం మధ్యాహ్నం నుంచి భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో నగరం మొత్తం మేఘావృత్తం అయింది. కాసేపటికే భారీ వాన కురిసింది. దీంతో ప్రధాన రహదారులన్నీ జలమయం అయ్యాయి. ఫలితంగా రోడ్లపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా పలు చోట్ల -మిగతా 2 లో

## భూముల కుంభకోణంలో లాలూకు చుక్కెదురు

- విచారణ నిలిపివేయాలన్న పిటిషన్ కొట్టివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ,**
భూములకు ఉద్యోగాల కుంభకోణం లో బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కు చుక్కెదురైంది. ఈ కేసులో ట్రయల్ కోర్టు విచారణను నిలిపివేసేలా ఢిల్లీ హైకోర్టుకు ఆదేశాలివ్వాలని ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు శుక్రవారం -మిగతా 2 లో




సర్కారు కార్యాలయాల్లో కదలని ఫైళ్లు




## జనం సొమ్ముతో జీతాలు...

# విచ్చలవిడిగా లంచాలు



- తెలంగాణలో ఉద్యోగులపై పెరుగుతున్న ఫిర్యాదులు
- డిపార్ట్మెంట్ ఏదైనా ప్రతీచోటా టేబుల్కింద చేతులు
- ఆర్టీఏలో తెలివిమీరిపోయిన అవినీతి అధికారులు
- అవినీతిలో ఇరిగేషన్ శాఖ కొత్త రికార్డులు
- 2024లో తెలంగాణలో 129 ఏసీబీ ట్రాప్ కేసులు
- ఈ ఏడాది ఆర్నెల్లలోనే తెలంగాణలో 122 ఏసిబి కేసులు
- సగటున ప్రతి మూడురోజులకూ రెండు కేసులు నమోదు
- ' నీలగిరి ఎక్స్ ప్రెస్ ఎక్స్ క్లూజివ్ ' అలేటి నవీన్ ( సబ్ ఎడిటర్ )

**హైదరాబాద్,జులై 17 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
రాష్ట్రం లో అవినీతిస్వముతం కోట్లకు పడగలేయిస్తున్నారు. లంచాన్నే కంచల్లో మేసుస్తున్నారు. ఎంత తిన్నా ఆకలీతీరని బకాసురుల్లా మారికోతున్నారు. రవెన్యూ నుంచి రవాణా శాఖ దాకా, జిహెచ్ఎంసి నుంచి ఇరగేషన్ డిపార్ట్మెంట్ దాకా ఏ డిపార్ట్మెంట్ చూసినా అందరు లంచావతారాలే. భారి అంతస్తుల భవనాలు, ఎకరాలుకు ఎకరాల భూములు, -మిగతా 9 లో



# నేను లోకేశ్‌ను కలవలేదు.. కానీ కలిస్తే తప్పేంటి..?

(మొదటి తరువాయి)

కలవలేదు కానీ కలిస్తే తప్పేంది..? అని రేవంత్‌ను కేటీఆర్ ప్రశ్నించారు.పక్క రాష్ట్ర మంత్రి, యువకుడు. నాతో డెఫినెట్‌గా సత్సంబంధాలు ఉన్నాయి. మేం ఇద్దరం కూడా ఫ్రెండ్లీగా ఉంటాం. కలవలేదు కానీ కలిస్తే తప్పేంది..? అయినా ఆయన మీ పెద్ద బాస్ చంద్రబాబు కొడుకే కదా..? నేనోదో గూండాను.. దావూద్ ఇబ్రహీమ్‌ను చీకట్లో కలిసినట్లు ఆ డైలాగులు ఏందిరా హౌలా..? నేను అడిగింది ఏంది..? నేను చెప్పింది ఏంది ? నేను ఏమైనా నీలాగా దొంగను కలిశానా..? నీలాగా నేను లోఫర్ రాజకీయాలు చేస్తున్నానా ఢిల్లీలో. చీకట్లో పోయి అమిత్ షా కాళ్లు పట్టుకుని, మోదీగారి పాదాలకు ప్రణమిల్లి చిల్లర రాజకీయం చేస్తున్నానా..? పక్క రాష్ట్రం మంత్రి యువకుడు నాకు తమ్ముడి లాంటోడు కలిస్తే కలుస్తా.. కానీ కలవలేదు. దానికేదో ఆయన గొప్ప విషయం కనిపెట్టినట్టు. పాలన గురించి తెలుసుకోవాలంటే మమ్మల్నే బీఆర్ఎసోళ్లను కలుస్తారు. దోపిడీ గురించి తెలుసుకోవాలంటే నిన్ను కలుస్తారు. ఆయన నన్ను కలిస్తే నీకేం నొచ్చింది. నీకేం బాధ అయితుంది. ఈ చిల్లర మాటలతోని ఎన్నిరోజులు టైం పాస్ చేస్తవ్. ఎన్ని రోజులు ప్రజలను ఆగం చేసే ప్రయత్నం చేస్తవ్ అని సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.

## పదేళ్లుగా మా బావను వెంటాడుతున్నారు

(మొదటి తరువాయి)

శికోహ్‌పుర్‌లో భూ ఒప్పందానికి సంబంధించి అక్రమాలకు పాల్పడినట్లు రాబర్ట్ వాద్రాపై ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఈడీ ఇప్పటికే పలుమార్లు ఆయనను విచారించింది. ఈ క్రమంలో గురువారం ఆయనపై అభియోగ పత్రాన్ని దాఖలు చేసింది. వాద్రా సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీ- ప్రైవేట్ లిమిటెడ్, ఆయనతో సంబంధం ఉన్న సత్యానంద్ యాజీ, కేవల్ సింగ్‌లను, వారి సంస్థ ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సహా మొత్తం 11 సంస్థల పేర్లను ఛార్జిషీట్‌లో ఈడీ చేర్చింది. వాద్రాకు చెందిన రూ.37.64 కోట్ల విలువైన 43 స్థిరాస్తులను దర్యాప్తు సంస్థ జప్తు చేసినట్లు- సంబంధిత వర్గాలు తెలిపాయి.ఇక, ఈడీ ప్రకారం.. వాద్రా కంపెనీ 2008 ఫిబ్రవరిలో శికోహ్‌పుర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది. దీని విలువ రూ.7.5 కోట్లుగా పేర్కొంది. నాలుగేళ్ల తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ సంస్థ అయిన డీఎల్ఎఫ్‌కు రూ.58 కోట్లకు విక్రయించింది. ఈ లావాదేవీలపై మనీలాండరింగ్ ఆరోపణలొచ్చాయి. ఈ నేపథ్యంలో 2018లో వాద్రా పేరును ఈడీ ఎఫ్ఐఆర్‌లో చేర్చింది. ఆయనతో పాటు- నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ప్రస్తావించింది.

## జలవివాదాలపై విషం చిమ్ముతున్న బిఆర్ఎస్



(మొదటి తరువాయి)

నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ- పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు- అనుమానం వస్తోందని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తాం చర్చిద్దామా అంటూ బండి సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టు-కోవడమే పనిగా పెట్టు-కున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీ-సీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడిన-ల్గ÷టెందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటు-ంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు- చెయ్ నేను ఏడ్చినట్టు- చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు. మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# రాసిపెట్టుకో మరో పదేళ్లు మాదే అధికారం

(మొదటి తరువాయి)

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌ను రద్దు చేసుకోవాలని, అందుకు సహకరించాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. సహకారం లేకపోతే పోరాటం తప్పదని సీఎం హెచ్చరించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం నా బాధ్యత అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతేకాదు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నీ గుండె, నీ కొడుకు గుండె మీద కూడా రాసుకోవాలని.. మరో పదేళ్లు నేనే సీఎంగా ఉంటానని రేవంత్ పేర్కొన్నారు. ఈ పాలమూరు బిడ్డే తెలంగాణను ప్రజా ప్రభుత్వంతో నడిపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ అసెంబ్లీకి రావాలని, ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను చూసి నేర్చుకోవాలని ఆయన సవాల్ విసిరారు. నీకు దుఃఖ మొస్తే ఏడ్చినా, బావిలో దూకినా, నీ ఇష్టం. కానీ తెలంగాణ ప్రజల కోసం మేము చేసే మంచి పనులను చూస్తూ ఉండాలని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పాలమూరు ప్రాంతం సస్యశ్యామలంగా మారి, రైతుల జీవనోపాధికి బలమైన ఆధారంగా నిలుస్తాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని జటప్రోలులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా, పాలమూరు ప్రాంత అభివృద్ధికి కొత్త ఊపిరి లభించింది. ఈ సందర్భంగా రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన జరిగింది. ఈ స్కూల్ విద్యార్థులకు ఆధునిక విద్య, సౌకర్యాలతో ఉజ్వల భవిష్యత్తును అందించనుంది. ఈ సందర్భంగా కొల్లాపూర్ అభివృద్ధికి అవసరమైన నిధులను పూర్తిగా అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్‌లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని అన్నారు. మా పొలాల్లో కృష్ణా నీళ్లు పారుతుంటే, కొందరు దీనిని ఓర్చుకోలేకపోతున్నారు. కేసీఆర్ లాంటి వాళ్లు విషం చిమ్ముతున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. పాలమూరు పచ్చగా మారితే, రైతులు సంతోషంగా ఉంటారని, అది కొందరికి కడుపుమంటగా ఉందని రేవంత్ అన్నారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. పాలమూరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. రైతులకు రుణమాఫీ, మహిళలకు సాధికారత, ప్రాజెక్టుల పూర్తితో పాలమూరు కొత్త ఒరవడిని సాధిస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు- సీఎం రేవంత్ తెలిపారు. 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేశామని, వరి పండించిన రైతులకు బోనస్ కూడా ఇస్తున్నామని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కరెంటు ఉండదని కొందరు అన్నారు. కానీ, మేం 24 గంటలు ఉచిత కరెంటు- ఇస్తున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎం రేవంత్ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం, వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేశామని అన్నారు. రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంక్‌లకు యజమానులుగా, సోలార్ విద్యుత్ కాంట్రాక్టులు ఇచ్చి మహిళలను సాధికారత వైపు నడిపిస్తున్నామని వివరించారు. కేసీఆర్ తన బిడ్డకు బంజారాహిల్స్‌లో బంగ్లా కట్టించారు. కానీ మా ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని రేవంత్ విమర్శించారు. వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చాలని కేసీఆర్ చెప్పి, ఎందుకు చేయలేదన్నారు. దళిత బిడ్డలు చదువుకుంటే, రాజ్యాలు ఏలితే కొందరికి దుఃఖం వస్తోందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగ కులాల వర్గీకరణ చేసి న్యాయం చేసిందని రేవంత్ తెలిపారు. 2035 నాటికి తెలంగాణను ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో పనిచేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు.

## భూముల కుంభకోణంలో లాలూకు చుక్కెదురు

(మొదటి తరువాయి)



నాడు కొట్టివేసింది. ఈ కేసులో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. దీంతో ఈ కేసు విచారణ యథాతథంగా కొనసాగ నుంది. ఇండియన్ రైల్వేస్ వెస్ట్ సెంట్రల్ జోన్ జబల్‌పూర్‌లో గ్రూప్-డి నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన కేసు ఇది. 2004-2009 మధ్య లాలూ ప్రసాద్ రైల్వేశాఖ మంత్రిగా ఉన్నారు. ఉద్యోగాలకు ప్రతిగా అభ్యర్థులు లాలూ కుటు-ంబసభ్యులు, సన్నిహితులకు భూములు బదలాయించారని ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీల ఆరోపణగా ఉంది. ఈ క్రమంలో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాల్సిందిగా లాలూ ప్రసాద్ అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు. అయితే అత్యున్నత న్యాయస్థానం ఇందుకు నిరాకరించింది. విచారణను త్వరతగతిన పూర్తి చేయాల్సిందిగా ఢిల్లీ హైకోర్టును న్యాయమూర్తులు ఎంఎం సుంద్రేష్, ఎన్.కోటీ-శ్వర్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. హైకోర్టు ముందు జరుగుతున్న విచారణలో జోక్యం చేసుకోలేమని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. ప్రస్తుతానికి విచారణ కోర్టుకు లాలూ ప్రసాద్ వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. దీనికి ముందు, ఈ కేసులో ప్రత్యేక కోర్టు ముందున్న విచారణపై స్టే ఇచ్చేందుకు మే 29న ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను ఆగస్టు 12కు వాయిదా వేసింది.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో భారీ వర్షం

(మొదటి తరువాయి)

ట్రాఫిక్ జామ్ అయింది. ఉప్పల్‌లో రోడ్డుపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ఉప్పల్ స్టేడియం నుంచి హబ్సిగూడ వరకూ ట్రాఫిక్ నిలిచిపోయింది. యూసుఫ్‌గూడ, కృష్ణానగర్ ప్రాంతాల్లో కొన్ని చోట్ల మ్యాన్‌హోల్స్ తెరుచుకున్నాయి. కాగా, జిహెచ్ఎంసి పరిధిలో రాత్రి వరకూ భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. భాగ్యనగర వాసులంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ, నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హై-టె-క్ సిటీ-, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు-పడుతున్నారు. లోతట్టు- ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. శనివారం వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు- వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# అఫ్ఘనిస్తాన్‌లో కాదు పీఓకేలో తలదాచుకున్న మసూద్ అజార్..

### ఈ రుజువు సరిపోదా..?

న్యూఢిల్లీ జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):
నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ పాక్ ఆక్రమిత కశ్మీర్ లో తలదాచుకున్నాడు. పీఓకేలోని గిల్జిత్ బల్టిస్థాన్ అనే ప్రాంతంలో అతడి కదలికల్ని భారత నిఘా వర్గాలు గుర్తించాయి. తన స్థావరమైన బహవల్‌పురాకు దాదాపు 1,000 కిలోమీటర్ల దూరంలో అతడు ఉన్నట్టు ఇంటెలిజెన్స్ టీమ్ తెలిపింది.భారత సైన్యం నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్'లో 10 మంది కుటుంబ సభ్యులను కోల్పోయిన మసూద్ కొద్దిలో బతికిపోయాడు. సురక్షిత స్థావరానికి వెళ్లి ప్రాణాలు కాపాడుకున్న అతడు ఈమధ్యే స్కర్దులోని సద్పర రోడ్డు పరిసరాల్లో కనిపించాడు. అతడు ఆశ్రయం పొందుతున్న చోట రెండు మసీదులు, వాటి అనుబంధ మదర్సాలతో పాటు పలు ప్రైవేట్, ప్రభుత్వ అతిథి గృహాలు ఉన్నాయని సమాచారం. నిఘా వర్గాలు తెలిపిన వివరాలతో.. పాకిస్థాన్ ఉగ్రవాదులకు అండగా ఉంటుందనడానికి మరోసారి




నిరూపితం అయిందని భారత సైన్యం అంటోంది.భారత దేశం జాబితాలోని మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టులలో మసూద్ ఒకడు. నిషేధిత ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్‌ను స్థాపించిన మసూద్ 2016లో పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్‌పై దాడితో పాటు 2019లో పుల్వామా దాడికి సూత్రధారి. అతడిని అంతమొందించాలని భారత సైన్యం బాలాకోట్ ఎయిర్ స్ట్రయిక్ చేసింది. కానీ, తప్పించుకొని సురక్షితమైన ప్రాంతానికి వెళ్లాడు మసూద్. ఈమధ్యే పహల్గాం ఉగ్రదాడికి ప్రతిచర్యగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'లో మసూద్ కుటుంబం భూస్థాపితమైంది.జైషే మహ్మద్ ఉగ్ర సంస్థకు ప్రధాన కేంద్రమైన జమియా సుభాన్ అల్లా ప్రాంతంపై భారత సైన్యం జరిపిన మెరుపు దాడుల్లో అతడి సోదరుడు సహా పది మంది సన్నిహితులు హతమయ్యారు. అయితే.. మసూద్‌తో తమకు ఏ సంబంధం లేని పాక్ నేతలు ప్రగల్భాలు పలికారు. మసూద్ అఫ్గనిస్థాన్‌కు పారిపోయి ఉంటాడని ఆ దేశ మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో అన్నాడు.

## 2025 జూలై 19, శనివారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
**తిథి**
తృతీయ: జూలై 18 సా. 3:52 నుండి జూలై 19 సా. 2:51 వరకు
చతుర్థి: జూలై 19 సా. 2:51 నుండి జూలై 20 సా. 1:26 వరకు
**నక్షత్రం**
చిత్త: జూలై 19 ఉదయం 4:47 వరకు
స్వాతి: జూలై 19 ఉదయం 4:47 నుండి
జూలై 20 ఉదయం 4:01 వరకు
**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:20 -5:06
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:01 -12:52
**అశుభ సమయాలు**
రాహుకాలం: ఉదయం 9:11 - 10:48
యమగండం: మధ్యాహ్నం 1:59 - 3:36
దుర్ముహూర్తం: ఉదయం 6:59 - 7:52, మధ్యాహ్నం 12:40 - 1:32
వర్జ్యం: ఉదయం 10:18 - 12:06

## వివేకానంద్ నగర్‌లో శుభ్రత పనులు చేపట్టిన మహ్మద్ రఫీ



**చింతల్, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** చింతల్ డివిజన్‌లోని వివేకానంద్ నగర్ సమీపంలోని హెచ్ఎంటి ఖాళీ ప్రదేశంలో పిచ్చిమొక్కలు పెరిగి, చెత్త వేయడం వల్ల దోమలు, పాములు, పందులు సంచరించడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన మహ్మద్ రఫీ, కాలనీ నాయకులతో కలిసి జేసీబీ సహాయంతో శుభ్రత పనులు చేపట్టారు.“మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితేనే ఆరోగ్యంగా ఉండగలుగుతాం. చెత్తను జిహెచ్ఎంసి ఆటోలో వేయాలి” అని ఆయన సూచించారు. కార్యక్రమంలో శేఖర్ రావు, సంక్షేమ సంఘం అధ్యక్షుడు సత్యం, ప్రధాన కార్యదర్శి సంతోష్, మాజీ అధ్యక్షుడు నర్సింహా, చలమారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు యాదగిరి, గుండప్ప, అలీ, నరేష్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు కుట్టుమిషిన్ల పంపిణీ



**నిజాంపేట్, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా నిజాంపేట్‌లో మైనారిటీ మహిళలకు 200 కుట్టుమిషిన్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని కాంగ్రెస్ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నిర్వహించారు. ‘మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తోంది” అని హన్మంత్ రెడ్డి తెలిపారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యునికి వినతి పత్రం



**సంగారెడ్డి, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్‌ను కలెక్టర్ కార్యాలయంలో కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాణిక్ రావు, రాజశేఖర్ రెడ్డి, రాజు రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయంలో న్యాయవాది దంపతుల ప్రత్యేక పూజలు



**కరీంనగర్, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కిసాన్ నగర్ దుర్గామాత ఆలయంలో శుక్రవారం హైకోర్టు సీనియర్ న్యాయవాది బుర్ర వీరస్వామి గౌడ్, వాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు సుభిక్షంగా, ఆయురారోగ్యంగా ఉండాలని, వర్షాలు కురవాలని అమ్మవారిని ప్రార్థించారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం అధ్యక్షుడు దొంతుల మనోహర్, ఆలయ ప్రధానార్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## కైసర్ నగర్ లో కూన శ్రీశైలం గౌడ్ పర్యటన



**కుత్బుల్లాపూర్, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కైసర్ నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పర్యటించారు. స్థానిక విన్నపం మేరకు మజీద్-ఇ-రెహ్మానియా నుండి గణేష్ కట్ట రోడ్డు చివరి వరకు 54 లక్షలతో సీసీ రోడ్డు మంజూరు చేయించారు.ఈ సందర్భంగా బస్తీవాసులతో కలిసి పర్యటించిన ఆయన, “ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి కొనసాగుతోంది. కైసర్ నగర్ అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు వెంటనే స్పందించారు” అని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మహమ్మద్ తౌసిఫ్, దావూద్, జమీల్, జబ్బార్, సలీం, ఖుద్దూస్, రాములు, నర్సాగౌడ్, భవాని అక్క తదితరులు పాల్గొన్నారు.

## శంషిగుడా జెడ్పీ పాఠశాల అభివృద్ధిపై దొడ్ల వెంకటేష్ గౌడ్ చర్యలు



**హైదరాబాద్:జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగుడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుక్రవారం సందర్శించారు. విద్యార్థుల సంఖ్య పెరగడంతో గదుల కొరత ఏర్పడిందని గుర్తించిన ఆయన, రెండు కొత్త గదుల నిర్మాణానికి మంజూరు పొందినట్లు తెలిపారు.“స్థలంలో రాయి ఉండడంతో తొలగించి నేల చదును చేసిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభిస్తాం” అని కార్పొరేటర్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణను పారిశుధ్య కార్మికులతో శుభ్రం చేయించారు.కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, గోపాల్, సిద్దయ్య, రవి, లింగం, ఎస్ఆర్పీ నాయక్, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ




**కరీంనగర్, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని “మోడీ గిఫ్ట్”గా 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో తీగల గుట్టపల్లి పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా 35 మంది విద్యార్థులకు సైకిళ్లు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈ నెల 20న ఇబ్రహీంపట్నం మండలం ఆర్య వైశ్య సంఘం( మహాసభ) ఎన్నికలు



**ఇబ్రహీంపట్నం , జూలై 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ )** అటు పౌరుషానికి,ఇటు వర్తక వ్యాపారానికి, మరో వైపు దైవ భక్తి, ఆధ్యాత్మిక చింతనకు మారుపేరుగా నిలిచే ఇబ్రహింపట్నం మండ ఆర్యవైశ్య సంఘం . మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు అడుగు జాడల్లో నడుస్తూ, ఇతర సామాజిక వర్గాలకు ధీటుగా ఆర్యవైశ్యులు ఉన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం. అందుకే రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల్లో ఆర్య వైశ్య సంఘానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. జిల్లాలోని ఆర్యవైశ్యులకు వెన్నుదన్నుగా నిలిచే ఇబ్రహింపట్నం మండల ఆర్యవైశ్య సంఘం మహాసభ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ నుంచి ఎన్నికల అధికారి బెజిగం రమేష్ గుప్త, (షాద్ నగర్) రంగారెడ్డి జిల్లా కోశాధికారి వనపర్తి బద్రినాథ్ గుప్త (బోడకొండ మాజీ ఉప సర్పంచ్ ) స్వీయ పర్యవేక్షణలో ఈ నెల 20వ తేదీన ఆదివారం ఉదయం 9గంటలకు ఇబ్రహీంపట్నం వాసవి భవన్ ప్రాంగణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రస్తుతం అధ్యక్షులు పసునూరి వినోద్ కుమార్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధ్యక్షులు ... మరియు కార్య దర్శులుగా పనిచేయగల ఔత్సాహికులు, గౌరవ అధ్యక్షులు చందా నరేందర్ గుప్తా, పసునూరి శ్రీనివాస్ గుప్తా, కె.వి రమేష్ రాజు గుప్తా లను సంప్రదించాలని తెలిపారు తెలిపారు. ఈకార్యక్రమానికి ఇదే వ్యక్తిగత ఆహ్వానంగా భావించి మండలంలోని ఆర్యవైశ్య సంఘం మహాసభ సభ్యులు, పెద్దలు సకాలంలో రాగలరని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

## రాజీనామా సవాళ్లతో గందరగోళంలో కాంగ్రెస్ నేతలు

▫ మున్నా యాదవ్



**దేవరకొండ, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అనంతరం నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నేతలతో సవాళ్లు చేస్తూ, కప్పగంతలు వేస్తున్నారని మున్నా యాదవ్ విమర్శించారు.‘జగదీష్ రెడ్డికి రాజీనామా చేద్దామా అంటూ సాగర్ నుంచి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ సహా కొంతమంది కాంగ్రెస్ నేతలు సవాళ్లు విసురుతున్నారు. పదేళ్ల తర్వాత ప్రజలు అధికారం ఇచ్చారు. కానీ అధికార మత్తులో ప్రజల సంక్షేమాన్ని మర్చిపోయి, రాజీనామా చేద్దామంటూ మాట్లాడటం బాధాకరం” అని మున్నా యాదవ్ వ్యాఖ్యానించారు.

## సాధన స్కూల్‌లో ఘనంగా బోనాల పండుగ



**కరీంనగర్, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** జ్యోతినగర్‌లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో బోనాల పండుగను ఉత్సాహంగా నిర్వహించారు. చైర్మన్ డా. శ్రీనివాస్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి పూజ నిర్వహించారు. పాఠశాల ఆవరణను రంగవల్లులు, పూలతో అలంకరించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తుల్లో బోనాలు ఎత్తి పాటలు, నృత్యాలతో పండుగ శోభను పెంచారు. “బోనాలు మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీక” అని డా. శ్రీనివాస్ రావు పేర్కొన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హామీల అమలుకు తపస్ డిమాండ్



**తలకొండపల్లి, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేశ డిమాండ్ చేశారు. తపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.‘ కేజీబీవీ టీచర్లకు కనీస వేతన స్కేల్ వర్తింపజేయాలి. సమ్మె కాలపు వేతనాలు విడుదల చేయాలి. పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు ప్రకటించి, నూతన పీఆర్సీ అమలు చేయాలి. ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి” అని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మణిపాల్ రెడ్డి, కార్యదర్శి చుక్క శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు పాండు, ఉపాధ్యక్షుడు శివ శేఖర్, కన్వీనర్ అచ్చన గణేష్, రామదాసు, ఝాన్సీ రాణి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపులినాగారం గ్రామంలో గ్రామ దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పణ



**మహేశ్వరం,జులై 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ మహేశ్వరం మంచే పాండు యాదవ్, మరియు మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్ ఆధ్వర్యంలో.. గ్రామ దేవతలకు పట్టు వస్త్రాలు సమర్పణ ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావలి దశరథ, మాజీ ఉపసర్పంచ్ లతీఫ్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ పల్నాటి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ కుండే.కిష్టయ్య, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక సమితి అధ్యక్షులు పల్నాటి నరేష్, గుండమోని పర్వతాలు ముదిరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ చైర్మన్, మాజీ వార్డ్ మెంబర్ గాజులపల్లి నరసింహ, మాజీ ఎంపిటిసి లక్ష్మణ్ నాయక్, కుండే కుమార్, పల్నాటి అశోక్ మాజీ వార్డ్ మెంబర్, మాజీ వార్డు మెంబర్ బూరుల రాజు, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, ఏశమొని శ్రీశైలం, అమీర్పేట్ లక్ష్మణ్, బండారి శేఖర్ ముదిరాజ్, గణపురం నరసింహ, యాదగిరి నరసింహ, యాదగిరి లక్ష్మణ్, పార్టీలకు అతీతంగా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ఖిల్లా మైసమ్మ దేవాలయం ఆవరణంలో ఏర్పాట్లను పరిశీలించిన దేప భాస్కర్ రెడ్డి



**బాలాపూర్,జులై 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని ఖిల్లా మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి బి అనంతరం వచ్చే ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర పండుగ బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించడానికి మంత్రి సీతక్క విచ్చేస్తున్న సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి మరియు చైతన్యపూరి పోలీస్ స్టేషన్ సీఐ మరియు ఎస్ఐ తదితరులు....ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. బోనాల పండుగను అత్యంత వైభవంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. బోనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను కాపాడేలా బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలపై ఆ దేవతల దీవెనలు మెండుగా ఉండాలని అన్నారు ..

## వడ్డీ లేని రుణాలు అందరికీ అందించాలి

- ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి




**కందుకూర్,జులై 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని.. కందుకూరు మండలంలో వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి "రంగారెడ్డి జిల్లాలో వడ్డీ లేని రుణాల పేరుతో 16 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ప్రభుత్వం, మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మరియు మహేశ్వరం మండలాలకు చెరో కోటి రూపాయల వడ్డీ రహిత రుణాలను విడుదల చేసినట్లు చెప్పారు."అట్టి సంఘాలకు రెండు కోట్ల చెక్కులను మహేశ్వరం కందుకూరు సంఘాలకు చెక్కులను అందజేశారు కానీ గత ఐదేళ్లుగా వడ్డీ వసూలు చేసి, కేవలం రెండు సంవత్సరాల వడ్డీ లేని రుణాలను ప్రజలకు అందించడం భావ్యం కాదని మిగతా మూడు సంవత్సరాల వడ్డీ లేని రుణాలు కూడా తక్షణమే అందించాలని అని డిమాండ్ చేశారు.తదుపరి, గత ప్రభుత్వం ఇచ్చిన హామీలపై మండిపడ్డ సబితా "కోటి మంది మహిళల్ని కోటీశ్వరులు చేస్తానన్న మాట ఏమైంది? ఒక్కరినైనా కోటీశ్వరురాలిని చేశారా? అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేశారు" అంటూ తీవ్రంగా విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు భారీగా పాల్గొన్నారు.

## 'శుక్రవారం సభ'

- మహిళల సమస్యలకు పరిష్కార వేదిక
- సహాయం, సమాచారం, వైద్య సేవలు అందిస్తున్నాం
- కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాజీవ్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శుక్రవారం సభ ద్వారా మహిళల హక్కులు, చట్టాలు, ఆరోగ్య పరీక్షలు, ఉచిత మందులు వంటి సేవలు అందిస్తున్నామని తెలిపారు. బీపీ, షుగర్ మాత్రలు అవసరమయ్యే వారికి ప్రతి నెలా మెడికల్ క్యాంప్ ద్వారా సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 40 రకాల పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేసి రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామని వివరించారు. అంగన్వాడీల్లో పిల్లలకు బలవర్ధక ఆహారం, ప్రాథమిక విద్య అందిస్తున్నారని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి సరస్వతి, డీఎంహెచ్ఓ సుధా, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, సిడిపిఓ సబిత తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

**లక్ష్యం**

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

**మిషన్**

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం

## బాలాపూర్ బోనాల ఉత్సవాల్లో సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆషాఢమాసం సందర్భంగా బాలాపూర్ బోనాల ఉత్సవాల్లో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, వర్షాభావం నుంచి రైతులకు ఉపశమనం కలగాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఆమె, "ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం హామీలను నెరవేర్చలేదు" అని విమర్శించారు. కార్యక్రమంలో పల్స కిరణ్ గణేష్ గౌడ్, ఒంగేటి లక్ష్మారెడ్డి, ఎల్లారెడ్డి, రఘునందన్ చారి, శ్రీనివాస్ రెడ్డి, సురేష్ గౌడ్, గిరేష్, అశ్విన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలికోట తీజ్ పండుగలో బీజేపీ నేతల పాల్గొన్నారు



**వేములవాడ, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కలికోట తండాలో తీజ్ పండుగ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, ఎమ్మెల్యే అభ్యర్థి డా. వికాస్ రావు పాల్గొన్నారు. స్థానికులతో కలిసి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అభినందన సభ



**జగిత్యాల, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని అభినందిస్తూ ధర్మపురి పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్స్‌లో సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, "దేశంలో ఎక్కడా లేని విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబాటును చూపుతోంది. బీఆర్ఎస్ పార్టీ దిశా నిర్దేశం లేకుండా పోయింది. అధికారం కోసం అంతర్గత పోరు కొనసాగుతోంది. ప్రజల సమస్యలపై దృష్టి లేకుండా పోయింది" అని విమర్శించారు."బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే, బీసీ నేతను పార్టీ అధ్యక్షుడిగా నియమించాలి. కాంగ్రెస్ ఎన్నో కష్టాలను ఎదుర్కొని అధికారంలోకి వచ్చింది. కార్యకర్తలు అపోహలకు లోనుకాకుండా పార్టీ పట్ల నిబద్ధతతో ముందుకు సాగాలి" అని ఆయన సూచించారు.కార్యక్రమంలో బీసీ వర్గ కాంగ్రెస్ నాయకులు, మండల పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తహసీల్దార్ పదోన్నతికి శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సన్మానం



**డిండి, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తహసీల్దార్‌గా పదోన్నతి పొందిన హన్మంతు శ్రీనివాస్ గౌడ్‌ను ఆర్కే సేవా ఫౌండేషన్ తరఫున ఘనంగా సన్మానించారు. మాజీ సర్పంచ్ హన్మంతు చంద్రన్న కుమారుడైన శ్రీనివాస్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ అధ్యక్షుడు పున్న రామకృష్ణ శీల్డ్ బహుకరించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చిత్తనూరి శ్రీను, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, అన్వర్, మాకబుల్, వెంకట్ యాదవ్, డ్యాన్స్ మాస్టర్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం

▫ మంత్రి పొన్నం ప్రభాకర్





**భీమదేవరపల్లి, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని శ్రీ భద్రకాళి వీరభద్రస్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.4 కోట్ల వ్యయంతో నారాయణగిరి–కొత్తకొండ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ములకనూరులో ఓపెన్ జిమ్ ప్రారంభించిన మంత్రి, స్థానికులతో కలిసి వ్యాయామం చేశారు. వన మహోత్సవంలో భాగంగా మోడల్ స్కూల్‌లో మొక్కలు నాటి, విద్యార్థులతో ముచ్చటించారు.వెంకటసాయి గార్డెన్స్‌లో నూతన రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్, స్టీల్ బ్యాంక్ సామాగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ పాల్గొన్నారు.కోహెడ మండలంలో స్టీల్ బ్యాంక్ ప్రారంభించిన మంత్రి, 44 మహిళా సంఘాల్లో 21 కు స్టీల్ సామాగ్రి అందించామని తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల దిశగా చర్యలు తీసుకుంటున్నామని, హోటళ్లకు 38,900 స్టీల్ గ్లాసులు పంపిణీ చేశామని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచిత ఇసుక, మహిళా సంఘాల ద్వారా ?1 లక్ష రుణం అందిస్తున్నామని, 400–600 చదరపు అడుగులలోపే ఇల్లు నిర్మించాలన్న నిబంధన ఉందని తెలిపారు.ప్రభుత్వం మహిళా సాధికారత, రైతు సంక్షేమం, పేదల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు. 10 ఏళ్ల తర్వాత రేషన్ కార్డులు మంజూరయ్యాయని, రైతులకు ?2 లక్షల వరకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, గ్యాస్ సిలిండర్, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలు అమలవుతున్నాయని వివరించారు.

## బీసీ బిల్లుతో మత రాజకీయాలు

▫ కాంగ్రెస్ పై బీసీ సంఘం ఆగ్రహం



**కరీంనగర్, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. బీసీ రిజర్వేషన్ల పేరిట మత ప్రాతిపదికన ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ కేటాయించడం బీసీలను మోసం చేసే చర్యగా అభివర్ణించారు. బీసీ 'ఈ' అనే కొత్త గ్రూపు ద్వారా బీసీల మధ్య చిచ్చు పెట్టే కుట్ర చేస్తున్నారని ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ ఆరోపించారు.రాజ్యాంగం ప్రకారం మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చెల్లవని, జనాభా దామాషా ప్రకారం మాత్రమే రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ముస్లింలకు కేటాయించిన రిజర్వేషన్‌ను వెంటనే తొలగించి, బీసీలకు మాత్రమే రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు.సమావేశంలో శానకొండ వాసు, మంతెన కిరణ్, మాదాసు సంజీవ్, రాకేష్ చారి, మంద వెంకన్న, గుడిసెల రమేష్ గౌడ్, అజయ్, గుంపట మురళి తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన అశోక్ నగర్ రహదారి

మరమ్మతులకు బిజెపి కన్వీనర్ దూబాల శ్రీనివాస్ డిమాండ్



**కరీంనగర్, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పట్టణంలోని అశోక్ నగర్ నుంచి వరాహ స్వామి ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా అధ్వానంగా మారిందని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రమాదాల బారిన వాహనదారులురోడ్డు మొత్తం గుంతలతో నిండిపోయిందని, చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోతుండటంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. నీటితో నిండిన గుంతలు కనిపించక, వాహనాలు అదుపు తప్పే పరిస్థితి ఏర్పడిందన్నారు.ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని, వెంటనే రహదారి మరమ్మత్తు పనులు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు స్పందించి ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

## మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

▫ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, జూలై 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణలో మున్నూరు కాపు కులస్తులు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని, రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం కరీంనగర్‌లో మున్నూరు కాపు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామ, పట్టణ అధ్యక్షుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనలో మున్నూరు కాపుల సంఖ్యాపరమైన స్పష్టత లేదని, గ్రామాల వారీగా తామే లెక్కలు తీసి బహిర్గతం చేస్తామని తెలిపారు. ఇటీవల మున్నూరు కాపు ఉద్యోగులపై ఎసిబి దాడులు, కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని, జైలులో పెట్టే స్థాయికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపులు ముందుకు రావాలని, రాజకీయాల్లో ప్రక్షాళన చేసే స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. సంఘటితంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని సూచించారు.సమావేశంలో మున్నూరు కాపులకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలని, కాచిగూడలోని విద్యార్థి వసతి గృహాన్ని ట్రస్ట్‌కు అప్పగించాలని తీర్మానించారుఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్లు చల్ల హరిశంకర్, జెన్ వెంకట్, బుక్క వేణుగోపాల్, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు భరోసా

▫ వొడితల ప్రణవ్




**జమ్మికుంట, జూలై 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్‌లో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జమ్మికుంట మండలానికి 17, పట్టణానికి 18, వీణవంక మండలానికి 26 చెక్కులు పంపిణీ చేయగా, మొత్తం రూ.23 లక్షల విలువైన చెక్కులు లబ్ధిదారులకు అందించారు. చెక్కులు అందుకున్న వారు వెంటనే బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, పదేళ్ల నిరీక్షణకు తెరదిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజురాబాద్ నియోజకవర్గానికి 8,700 కొత్త రేషన్ కార్డులు, 12,000 మందికి నంబర్ ఆడిషన్స్ ఇచ్చినట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ కాలంలోనే చేసి చూపించిందని పేర్కొన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, సన్నవడ్లకు బోనస్, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం వంటి పథకాలు ప్రవేశపెట్టడం ప్రజా ప్రభుత్వానికి నిదర్శనమని అన్నారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేకుండా చెక్కులు పంపిణీ చేయడం ప్రోటోకాల్ ఉల్లంఘన అని విమర్శించారు. "సీఎం అంటే భయమా? ప్రజలపై ఏకే 47 గన్ను గురిపెట్టేలా సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ తిరుగుతున్నాడు," అంటూ తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డిపై కేసులు నమోదయ్యాయని గుర్తుచేశారు. ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, చెక్కులు దాచిపెట్టడం ప్రజలపై అన్యాయమని పేర్కొన్నారు. చెక్కులు వచ్చిన వెంటనే పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు.

## రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కమీషనర్

▫ విధులపై సమీక్ష, సిబ్బందికి సూచనలు



**కరీంనగర్, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రూరల్ పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ తనిఖీ చేశారు. సిబ్బంది పరేడ్, స్టేషన్ పరిసరాలు, రికార్డులు, కేసుల వివరాలు పరిశీలించారు. సీసీటీఎన్ఎస్, సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. నూతన కానిస్టేబుళ్లకు విధులపై శిక్షణ అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి, ఎస్సైలు సాంబమూర్తి, లక్ష్మారెడ్డి, తాంద్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు, రజక భవనాలకు భూమి పూజ



**సిరిసిల్ల, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గంభీరావుపేట్ మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం, రజక సంఘం భవనాల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఎంపీ నిధులతో 5 లక్షల వ్యయంతో ఈ నిర్మాణం చేపట్టనున్నారు.ఈ కార్యక్రమాన్ని బీజేపీ మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మున్నూరు కాపు, రజక వర్గాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రతినిధి దేవేందర్ యాదవ్, జిల్లా ప్రతినిధి దేవస్థాని కృష్ణ, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు వాజిద్ హుస్సేన్, మాజీ మండల అధ్యక్షుడు గంట అశోక్, మండల శాఖ నాయకులు, సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో మంత్రి పొన్నం పర్యటన







**హుస్నాబాద్, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ పట్టణంలో మార్నింగ్ వాక్‌లో పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించేందుకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షన్–2024లో హుస్నాబాద్ మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో 9వ, జాతీయ స్థాయిలో 133వ ర్యాంక్ సాధించడంపై అధికారులకు అభినందనలు తెలిపారు.ఆరేపల్లి చౌరస్తాలో త్రిశూలం వాటర్ ఫౌంటెన్ ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను పరామర్శించి, వాటర్ ప్లాంట్ 48 గంటల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు గ్రామాల్లో స్టీల్ బ్యాంక్‌లు ఏర్పాటు చేసి, 340 హోటళ్లకు 34 వేల స్టీల్ గ్లాసులు పంపిణీ చేశారు. "హుస్నాబాద్‌ను ప్లాస్టిక్ రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం" అని మంత్రి తెలిపారు.

## వరంగల్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**వరంగల్, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 5వ డివిజన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రూ.103 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారంజరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి పాల్గొన్నారు.పనులు ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, అభివృద్ధి పనులు తక్షణమే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నామని, అన్ని డివిజన్‌లలో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారం అవసరమని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించడమే మా లక్ష్యం

❒ బాలికల డిగ్రీ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే విజయరమణ రావు



**సుల్తానాబాద్, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** సుల్తానాబాద్ పట్టణంలోని నీలగిరి ఎక్స్‌ప్రెస్ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే బాలికల డిగ్రీ కళాశాల నూతన భవనాన్ని గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యా రంగంపై కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే దిశగా ప్రభుత్వ కళాశాలలను ప్రోత్సహిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 2023లో ప్రారంభమైన ఈ కళాశాల మొదటి సంవత్సరంలోనే 92 శాతం ఉత్తీర్ణత సాధించిందని, రానున్న రోజుల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయినీలు కృషి చేయాలని సూచించారు.గతంలో ఈ కళాశాల పాఠశాల భవనంలో కొనసాగించడంతో విద్యార్థులకు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని, ప్రిన్సిపాల్ వనజ గారు తమ దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించి అన్ని వసతులతో కూడిన నూతన భవనాన్ని ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.రానున్న విద్యా సంవత్సరానికి ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య కంటే ఎక్కువగా 300 మంది విద్యార్థినిలు చేరేలా కృషి చేయాలని, తద్వారా జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ గారి సహాయంతో 5 ఎకరాల స్థలాన్ని పరిశీలించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయంతో ఆధునిక సౌకర్యాలతో కూడిన నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులకు రుచికరమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించేందుకు మెస్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. ఇది విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయమని ఆయన వివరించారు. వారం రోజుల్లో గీజర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తానని కూడా హామీ ఇచ్చారు.గత పాలకులు విద్యార్థుల భవిష్యత్తును విస్మరించారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి విద్యార్థుల అభివృద్ధినే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న దేశంలో విద్యార్థులు క్రీడా రంగంలోనూ రాణించాలని, గోల్డ్ మెడల్ సాధించేలా క్రీడాకారులను తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.సుల్తానాబాద్ క్రీడాకారులకు పుట్టినిల్లు అని, ఇక్కడ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొన్న క్రీడాకారులు ఉన్నారని, వారి సహకారంతో విద్యార్థులు క్రీడల్లో రాణించేలా ప్రోత్సాహం అందిస్తానని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు తెలంగాణ సాంప్రదాయాలను ప్రతిబింబించే నృత్యాలతో అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమం ఎంతో ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఆర్డీవో బి. గంగయ్య, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ అంజనీకుమారి, ప్రిన్సిపాల్ వనజ, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, తహసిల్దార్ బషీర్, మున్సిపల్ కమిషనర్ టి. రమేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, దామోదర్ రావు, ముస్త్యాల రవీందర్, కుమార్ కిషోర్, సత్యం, భూపతిపూర్ జేబీపీ విద్యాలయం ప్రిన్సిపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కుల హత్యలు ఆపండి

▪యుగేందర్

**జగిత్యాల, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జగిత్యాల జిల్లా వెల్గటూరులో నలుగురు మల్లేష్ అనే యువకుడు తన ప్రేమికురాలి ఇంటికి వెళ్లగా, ఆమె తండ్రి, బాబాయి కత్తులతో దాడి చేసి హత్య చేశారు. మల్లేష్ తక్కువ కులానికి చెందినవాడన్న కారణంగా ఈ దారుణం జరిగింది.

**ఈ ఘటనపై ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి యుగేందర్ స్పందిస్తూ –**

– ఈ ఏడాది 10 కులదురహంకార హత్యలు జరిగాయని,

– రేవంత్ ప్రభుత్వం “కులాంతర వివాహ రక్షణ చట్టం” తేవాలని,

–మేజర్లు అయిన జంటలకు వివాహ హక్కు ఉందని,

–కులం పేరుతో హత్యలు చేయడం అన్యాయమని అన్నారు.

పదేళ్లలో 132 హత్యలు జరిగాయని, ఇకనైనా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, మల్లేష్ హత్యను ప్రజలు ఖండించాలని యుగేందర్ పిలుపునిచ్చారు.

# పట్టణ అభివృద్ధే లక్ష్యం

▪ ఎమ్మెల్యే విజయరమణ రావు

▪2 కోట్ల రూపాయలతో బిటి రోడ్ల పనులను పరిశీలించిన



**ఎమ్మెల్యేపెద్దపల్లి, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** పెద్దపల్లి పట్టణంలోని దేవుడి కోటా నుండి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు, అలాగే శంకర్ గంజ్ జెండా చౌరస్తా వరకు టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా రూ.2 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బిటి రోడ్ల పనులను శుక్రవారం సాయంత్రం మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు, అభివృద్ధిపై స్పష్టమైన దృష్టికోణాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “పెద్దపల్లి పట్టణంలోని ప్రతి వార్డు, ప్రతి గల్లీ అభివృద్ధి పథంలోకి రావాల్సిన అవసరం ఉంది. ప్రజల సహకారంతోనే ఈ లక్ష్యాన్ని సాధించగలమని నమ్మకం ఉంది. ఇప్పటికీ జరుగుతున్న అభివృద్ధి పనులకు సహకరించిన పట్టణ ప్రజలకు నా ప్రత్యేక ధన్యవాదాలు,” అని తెలిపారు.రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టేందుకు తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటే అభివృద్ధి, సంక్షేమం, ప్రజల భవిష్యత్తు పట్ల నిబద్ధత అని ఆయన స్పష్టం చేశారు. పట్టణంలోని అన్ని వార్డులను ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రజల అవసరాలను గుర్తించి వాటిని తీర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే విజయరమణ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్, వార్డ్ ఆఫీసులు, మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూరులో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

❒ అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

❒ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూర్, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** మానకొండూర్ మండల కేంద్రంలోని సుప్రీం ఫంక్షన్ హాల్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మండలానికి చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను వివరించారు.ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందించడమే కాకుండా నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలకులు “దోచుకో – దాచుకో” విధానాన్ని అనుసరించి ప్రజల అవసరాలను విస్మరించారని ఆయన విమర్శించారు. పదేళ్ల పాలనలో చేయలేని అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 18 నెలల్లోనే అమలు చేసి చూపించిందని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల లబ్ధి పొందేందుకు అవసరమైన రేషన్ కార్డులను పదేళ్ల కాలంలో ఇవ్వకుండా బీఆర్ఎస్ పాలకులు ప్రజలకు అన్యాయం చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. రేషన్ కార్డుల ప్రాధాన్యతను గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నదని, దీని ద్వారా 11.30 లక్షల మందికి ప్రయోజనం చేకూరనున్నదని వివరించారుమానకొండూర్ మండలానికి మొదటి దఫాలో 346 కార్డులు, రెండో దఫాలో 1697 కార్డులు మంజూరయ్యాయని, మొత్తం 2043 కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని, కార్డు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన హామీ ఇచ్చారు. ఈ పంపిణీ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, మానకొండూర్ తహసీల్దార్ కె. విజయ్ కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, కోండ్ర సురేష్, మడుపు ప్రేమ్ కుమార్, మానకొండూర్, అన్నారం, ఈదుల గట్టెపల్లి, ముంజంపల్లి, చెంజర్ల గ్రామాల పార్టీ అధ్యక్షులు నరేష్, బి. మహేందర్, సదయ్య, పి. కనుకయ్య, గొల్లెన కొమురయ్య, పార్టీ నాయకులు కనకం అశోక్, ఇర్ఫాన్, కొత్తకొండ శంకర్, రామిడి శ్రీనివాస్ రెడ్డి, సాయిరి దేవయ్య, సుధగోని తిరుపతి, ఏగోళం శ్రీనివాస్ గౌడ్, గోపు రవీందర్ రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం నాయకులకు సన్మానం



**ఎలిగేడు, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఎలిగేడు మండల పద్మశాలి సంఘం అధ్యక్షునిగా మామిడాల రమేష్, గ్రామ అధ్యక్షునిగా కోడూరు సత్యనారాయణ నేత (వంటల) ఎన్నికైన సందర్భంగా శుక్రవారం పూర్వ వైస్ ఎంపీపీ, హైకోర్టు న్యాయవాది తన కార్యాలయంలో వారిని సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేయాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో ముత్కల మల్లేశం, కిక్కర్ల చందు గౌడ్, గుర్రం అనిల్ గౌడ్, ప్రదీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని ముంచెత్తిన వర్షాలు



**మహేశ్వరం,జులై 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గములోని కందుకూరు మండలం బాలాపూర్ మండలం సరూర్ నగర్ మండలం మహేశ్వరం మండల కేంద్రాలలో భారీ వర్షం మున్సిపాలిటీ లలో జెల్ పల్లి, బాలాపూర్, బడంపేట్, సరూర్ నగర్, మహేశ్వరం మండల కేంద్రంలో.. పెద్దపులి నాగారం, దుబ్బచెర్ల, కోళ్ల పడకల్, నాగిరెడ్డిపల్లి, ఆకన్ పల్లి, గంగారం, పడమటి తండా, గ్రామాలలో. వర్షం ఎక్కువ పడడం పడటంతో.. కొన్నిచోట్ల విద్యుత్ అంతరాయం ఏర్పడడం. మరియు పురాతనమైన ఇళ్లల్లోకి నీళ్లు రావడం ఇలాగే కొనసాగినట్లయితే పురాతనమైన ఇల్లు కూలిపోయే అవకాశాలు ఉన్నట్లు తెలియజేస్తున్నారు ఆయా ప్రాంతాలలో జనం అవస్థలు పడుతూ మరోవైపు పూర్తిగా మబ్బులు కమ్మేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. వర్షం దాటికి మరికొన్ని ఏరియాలలో ఫ్రీ కాస్ట్ వేసుకున్న వెంచర్లల్లో వాటర్ పూర్తిగా నిండిపోయి చెరువును తలపిస్తున్న దృశ్యాలు.. వర్షం పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు తెలియజేస్తున్నారు.

# దుండిగల్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావుకు ఘన స్వాగతం



**దుండిగల్, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు రాష్ట్రంలోని వివిధ సమస్యలపై చర్చించేందుకు నర్సాపూర్ మీదుగా మెదక్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు డా. ఎస్. మల్లారెడ్డి ఆధ్వర్యంలో, దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ చౌరస్తాలో ఘన స్వాగతం పలికారు. మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో మెదక్ నుండి ఆదిలాబాద్ వరకు ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. విగ్నేశ్వర్ చారి, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు డి. శ్యామ్ రావు, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మంగమ్మ, జిల్లా కౌన్సిల్ బీజేపీ మెంబెర్ మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు నల్ల రామచంద్రరెడ్డి, పి. మాధవరెడ్డి, శ్రీశైలం యాదవ్, దమ్మగారి ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాళ్లబండ నరసింహ చారి, జి. మోహన్ రెడ్డి, మాలోత్ వెంకటేష్ నాయక్, నామాల శ్రీకాంత్, విజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏదుల రేవల్లి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

**జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్) వనపర్తి జిల్లా ప్రతినిధి** 25 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రేవల్లి, అనంతపురం,ఏదుల, తీగలపల్లి రోడ్డును వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,శుక్రవారం పరిశీలించారు.ఈ రోడ్డు నిర్మాణంతో నాగర్ కర్నూల్, వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు.పలు గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మించే ఈ రహదారి గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.వీలైనంత త్వరగా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో రేవల్లి గోపాల్పేట ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ను సన్మానించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ కమిటీ సభ్యులు



**ఆదిలాబాద్, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ను శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈనెల 22,23,24 తేదీలలో రెబ్బెన మండలం గోలేటి లో జరగబోయే టోర్నమెంట్ కి తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల నుంచి బాల బాలికల జట్లు పాల్గొంటారు. ఈ టోర్నమెంట్ ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ అడ్వైజర్ శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీలు హరిలాల్, వెంకటేశ్వర్లు జనరల్ సెక్రెటరీ తిరుపతి, ట్రెజరీ శంకర్, అనిల్ గౌడ్, చందర్, మల్లేష్ వెంకటరమ కృష్ణ, ఈసీ మెంబర్స్ పాల్గొన్నారు.

## భారీ వర్షానికి చిన్నగోల్కొండ బ్రిడ్జి వద్దనీట మునిగిన బస్సు

చిన్న గోల్కొండ బ్రిడ్జి నుండి శంషాబాద్ నుండి మహేశ్వరం రోడ్డు మార్గం బంద్



**మహేశ్వరం జులై 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలానికి పలు గ్రామాలకు శంషాబాద్ చిన్న గోల్కొండ బ్రిడ్జి నుండి సంగిగూడ గ్రామం మీదుగా.. పులిమత్త, అమీర్పేట్, నాగిరెడ్డిపల్లి, మాణిక్యమ్మ కూడా, ఇలా పలు గ్రామాలకు శంషాబాద్ బస్సులో ఇదే బ్రిడ్జి కిందకి వెళ్లి రావడం జరుగుతుంది భారీ వర్షం కారణం వల్ల బస్సు నీట మునగడంతో... వాహనదారులు... ఇబ్బందులకు గురవుతూ... పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్ 15 నుండి దారి మల్లించడం జరిగింది అధికారులు వెంటనే స్పందించి ఈ వాటర్ కి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు వేడుకుంటున్నారు

## 2 లక్షల లంచం డిమాండ్ చేసిన డిప్యూటీ తహశీల్దార్‌పై కేసు నమోదు



**సిద్ధి పేట, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

సిద్ధిపేట జిల్లా ములుగు మండల తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ యెలగందుల భవాని పై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదుదారుని బంధువు పేరు మీద పట్టాదారు పాసుపుస్తకాన్ని జారీ చేయడానికై వేసిన దరఖాస్తును ప్రాసెస్ చేయాలంటే 2 లక్షల రూపాయల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఫిర్యాదుదారుని నుంచి ఈ మేరకు సమాచారాన్ని అందుకున్న అనంతరం ఏసీబీ అధికారులు విచారణ చేపట్టి యెలగందుల భవానిపై కేసు నమోదు చేశారు.

## విద్యార్థులకు షూలు, బెల్టుల పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ సారంగపాణి



**నల్లబెల్లి, జూలై 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

నారక్కపేట గ్రామంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు షూలు, టైలు, బెల్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ డా. బానోతు సారంగపాణి స్వయంగా నిర్వహించారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి ఏదైనా చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమానికి నాంది పలికినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన వస్తువులు అందించడంలో ఉపాధ్యాయ బృందం కృషిని ఆయన ప్రశంసించారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు గ్రామస్థులు, తల్లిదండ్రులు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గుండెబోయిన సదానందం, టైలు, బెల్టులు అందించిన వక్కల చంద్రమౌళికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తల్లిదండ్రులు, మాజీ ఎంపీటీసీ ఓదెల రవి, తిప్పారపు రాంబాబు, పెంట శివ, వక్కల తిరుపతి, సూరబోయిన రాంబాబు, ముత్నేని చంద్రశేఖర్, పెరమండ్ల సురేష్, తిప్పారపు నాగరాజు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

- మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ



**మిర్యాలగూడ, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఎస్వీ గార్డెన్స్‌లో జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గడిచిన 18 నెలల్లో మహిళలకు అందించిన సంక్షేమ పథకాలు చూస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మహిళా ప్రభుత్వం అని అర్థమవుతుంది" అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం కోసం మహిళలను శక్తివంతులుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, 500 గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు, మొబైల్ చేపల వాహనాలు, ఇటుక బట్టీల పరిశ్రమలు, స్కూల్ ఫుడ్ బాధ్యతలు వంటి పథకాలు మహిళల అభివృద్ధికి తోడ్పడుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. మహిళా సంఘాలకు రూ.21,000 కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరయ్యాయని, ఇకపై ప్రతి సంవత్సరం రూ.20,000 కోట్ల చొప్పున రుణాలు ఇవ్వనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాల పై ఎక్సైజ్ దాడులు

- బైక్ స్వాధీనం



**కల్వకుర్తి, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**



కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని వెల్దండ మండల కేంద్రంలో దొంగల గుట్ట తండా,జేపల్లి,పోచమ్మ తండా ల్లో నాటు సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ టీమ్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. అలాగే వంగూర్ మండల కేంద్రంలో సోమ్లా తండా నుండి కోనేటిపురం వరకు బైక్ పై అక్రమంగా సారా రవాణా చేస్తున్న కొర్ర దీప్లా అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని 14 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని వాహనాన్ని సీజ్ చేసి, నిందితుడిని అదుపులోకి తీసుకుని,కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. దాడులలో సిబ్బంది రఘు,నార్య,మహేష్, పరుశరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మాటకు కట్టుబడి

- కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం
- పర్లపల్లి, గన్నేరువరం మండలాల్లో లబ్ధిదారులకు కార్డులు అందజేసిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి



**మానకొండూర్, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి పర్లపల్లి గ్రామ రైతు వేదికలో పలువురు లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. పర్లపల్లి మండలంలోని మొగిలిపాలెం, నల్లగొండ, బాలయ్యపల్లి, మక్త, పోలంపల్లి, నర్సింగపూర్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పాలకులు పదేళ్లలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు నేరుగా లాభం చేకూరే విధంగా పథకాలను అమలు చేస్తోందన్నారు. రేషన్ కార్డుల పంపిణీ ద్వారా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖామాత్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంతో శ్రమించారని ఆయన ప్రశంసించారు. 2014కు ముందు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇచ్చినట్లు, ఇప్పుడు తెలంగాణలో మళ్లీ అదే విధంగా కార్డులు అందజేస్తున్నామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు బండారి రమేశ్, సుధగోని లక్ష్మినారాయణగౌడ్, మోరపల్లి రమణారెడ్డి, రాచపల్లి సరిత తదితరులు పాల్గొన్నారు.

**గన్నేరువరం మండలంలో 442 కొత్త రేషన్ కార్డులు పంపిణీ**

**-ఆర్డీవోతో కలిసి లబ్ధిదారులకు కార్డులు అందజేసిన ఎమ్మెల్యే**

**గన్నేరువరం:**

శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో గన్నేరువరం మండలానికి చెందిన లబ్ధిదారులకు 442 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, తహసీల్దార్ నరేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. మొదటి దశలో 226, రెండో దశలో 216 కార్డులు మంజూరవగా, అదనంగా 1193 మంది పేర్లు కార్డుల్లో నమోదు చేయించామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి హామీలను ఇప్పటికే అమలు చేశామని, ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల పంపిణీ ద్వారా మరో హామీని నెరవేర్చుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మాతంగి అనిల్, జువ్వాడి మన్మోహన్ రావు, చిట్కూరి అనంతరెడ్డి, మైసంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## గంగాధరలో అడిషనల్ కలెక్టర్ పర్యటన

- -ప్రభుత్వ సేవలపై సమీక్ష, శుక్రవారం సభలో పాల్గొన్న అశ్విని వాకడే



**గంగాధర, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ పాఠశాల, అంగన్వాడీ, భవిత కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సందర్శించారు. విద్యార్థులకు వినూత్నంగా బోధించాలని, అన్ని రంగాల్లో అవగాహన కల్పించాలన్నారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులతో పాఠ్యపుస్తకాలు చదివించారు. మైదానంలో ఆటతీరును పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన శుక్రవారం సభలో పాల్గొని మహిళలకు పథకాలపై అవగాహన కల్పించారు. ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ వంటి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణీలకు సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దమ్మని రాము, ఎంపీవో గౌరీ రమేష్, తహసీల్దార్ అనుపమరావు, ఎంఈఓ ప్రభాకర్ రావు, సిడిపిఓ నర్సింగరాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలున్న పిల్లలను భవిత కేంద్రాలకు పంపాలి

- తల్లిదండ్రులకు కలెక్టర్ పమేలా సత్పతి సూచన



**కరీంనగర్, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

జిల్లాలో ప్రత్యేక అవసరాలున్న పిల్లలను భవిత కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ముఖరంపుర భవిత కేంద్రంలో 38 మంది విద్యార్థుల తల్లిదండ్రులకు టీఎల్ఎం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అలీం కో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాంపులో విద్యార్థుల మానసిక స్థితిని బట్టి అవసరమైన మెటీరియల్‌ను గుర్తించామని, ఇప్పుడు అందించామని తెలిపారు. జిల్లాలో 1485 మంది ప్రత్యేక అవసరాలున్న పిల్లలు ఉన్నా, కొంతమందిని మాత్రమే కేంద్రాలకు పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిత కేంద్రాల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు బోధన చేస్తారని, ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. మేనరిక వివాహాలు నివారించాలని, గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా టీఫా స్కాన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి మొండయ్య, కోఆర్డినేటర్లు శ్రీనివాస్, ఆంజనేయులు, అశోక్ రెడ్డి, కృపారాణి, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం జులై 18 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్లాస్ రూముల కొరత ఉండడంతో గత వారం రోజుల క్రితం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు .సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కళాశాలలో ఉన్నటువంటి ఇబ్బందులను వారి దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్నటువంటి రెండు గదులను పరిశీలించి వాటిని డిగ్రీ కళాశాల కేటాయించవలసిందిగా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆదేశించగా సానుకూలంగా స్పందించి డిగ్రీ కళాశాలకు ఉపయోగించుకోవడానికి అంగీకరించారు... జూనియర్ & డిగ్రీ కళాశాలలో పరిశీలించడానికి వెళ్ళినా సబితా ఇంద్రారెడ్డి అక్కడ క్లాస్ రూమ్ లో విద్యార్థినీ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు తో మాట్లాడుతున్న క్రమంలో కొందరు ఆర్టీసీ బస్సుల వల్ల ఇబ్బందిగా ఉన్నట్టు చెప్తూ కాలేజీ



దగ్గర బస్సులు ఆపకుండా మహేశ్వరం చౌరస్తా పై ఆపడం వల్ల అక్కడినుండి కాలేజీ వరకు నడుచుకుంటూ రావాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తపరిచగా, డిపో మేనేజర్ తో మాట్లాడి ఇక్కడ రిక్వెస్ట్ బస్ స్టాఫ్ ను ఏర్పాటు చేస్తానని విద్యార్థిని విద్యార్థులకు చెప్పారు...

**కీ'శే' చంద్రశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన సబితా ఇంద్రారెడ్డి**

మహేశ్వరం మండలం ఈనెల 9వ తేదీన జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన దిల్వార్ గూడ మాజీ సర్పంచ్ లికీ'శే' పరిగి చంద్రశేఖర్ రెడ్డి సతీమణి కుమారుడు కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ మీ కుటుంబానికి మేము మా పార్టీ నాయకులు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యులు .సబితా ఇంద్రారెడ్డి తోపాటు.. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంగోత్ రాజు నాయక్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంత్రి రాజేష్ , లచ్యా నాయక్, కాడమోని ప్రభాకర్, మోతిలాల్ , వెంకట్ రాజిరెడ్డి , విద్యాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు...

# గుండెపోటుతో డీఎస్పీ మహేష్ మృతి

- పోలీస్ శాఖలో విషాదం



**కరీంనగర్, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
పోలీస్ శిక్షణా కేంద్రంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న మహేష్ (56) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. హుజురాబాద్ ఏసీపీ మాధవి భర్త అయిన మహేష్ ఆకస్మిక మరణంతో పోలీస్ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.కరీంనగర్ సీపీ గౌష్ ఆలం ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పాక్స్ ఛైర్మన్‌ను పరామర్శించిన ప్రణవ్



**జమ్మికుంట, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గంద్రపల్లి పాక్స్ ఛైర్మన్ పోల్సాని వెంకటేశ్వర్ రావు గాయపడిన నేపథ్యంలో, హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ శుక్రవారం హన్మకొండ రోహిణి ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. చికిత్స వివరాలు తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పరుశురాం రావు, కొల్లూరి కిరణ్, శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమందడిమండలములో బిజెపి జెండా ఎగరడం ఖాయం

- బచ్చు రాము,శ్రీనివాస్ గౌడ్



**వనపర్తి,జులై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల కొరకు పెద్దమందడి మండల ఇన్చార్జులుగా వనపర్తి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ ,వనపర్తి పట్టణ బిజెపి మాజీ అధ్యక్షులు బచ్చు రాములు నియమితులైన సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో పెద్దమందడి మండలంలో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని వారు అన్నారు. పెద్దమందడి మండల బిజెపి అధ్యక్షులు ముప్పూరు చెన్నయ్య అధ్యక్షత నశుక్రవారం జిల్లా బిజెపి అధ్యక్షులు డి నారాయణ పెద్దమందడి మండల జెడ్పిటిసి ఎన్నికలలో పార్టీ నీ సమన్వయం చేయుటకు వనపర్తి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ ను నియమించినట్లు, ఎంపీటీసీ ఎన్నికలలో బిజెపి పార్టీ తరఫున కార్యకర్తలను సమన్వయం చేయుటకు బచ్చు రాములను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తమను పెద్దమందడి మండల బిజెపి ఎన్నికల సమన్వయకర్తలుగా నియమించినందుకు వారు జిల్లా అధ్యక్షులు డి.నారాయణ కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని పెద్దమందడి మండలంలో గెలుచే విధంగా పార్టీని ముందుకు నడిపిస్తామని వారు చెప్పారు.

# పాఠశాల భద్రతకు ప్రహరీ గోడ అవసరం

- విద్యార్థుల సమస్యలపై పీడీఎస్‌యూ నేతల డిమాండ్




**వెల్దండ, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెల్దండ మండలంలోని కొట్ర గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమస్యలపై పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్న నేతలు, మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంతోష్ మాట్లాడుతూ, పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సరిపడా బెంచీలు, క్రీడా శిక్షణ కోసం పీఈటీ నియామకం చేయాలని సూచించారు. వెల్దండ ఎంఈఓ, నాగర్‌కర్నూల్ డీఈవో, కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు కార్తీక్ మల్లేష్, ఆంజనేయులు, నితిన్, రామ్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల అగచాట్లు....




**నల్లబెల్లి,జులై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వరుణుడు కరుణిస్తున్న నేపథ్యంలో పంట పనులు ముమ్మరంగా సాగుతున్నాయి దీంతో యూరియా అవసరం పెరిగింది కంటికి రెప్పల పంటను కాపాడుకోవడం ఒక ఎత్తు అయితే పంట కు బూస్టర్ గా పనిచేసే యూరియా ను పట్టుకోవడం గగనం అవుతుంది ఇప్పుడు అదే విధంగా రైతుకు కష్టాలు మొదలయ్యాయి మండలానికి యూరియా వచ్చిందని తెలియగానే రైతులు ఉదయం ఆరు గంటల నుంచే మండల కేంద్రంలోని పి.ఎ.సి.ఎస్ శనిగరం ఆగ్రోస్ కేంద్రాలలో యూరియా కోసం రైతులు బారులు తీరారు మండలానికి 100 మెట్రిక్ టన్నుల యూరియా రవాణా కాగా పి .ఏ.సి.ఎస్ అగ్రోస్, పి. ఏ. సి. ఎస్ మేడపల్లి కేంద్రాలలో ఏవో రజిత పర్యవేక్షణలో రైతులకు యూరియా ను అందిస్తున్నారు మా రైతుల బాధలు ఈ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని రైతులు ఆవేదన వెల్లిబుచ్చుతున్నారు రైతులకు అవసరమైన యూరియా ను సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని పలువురు రైతుల ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో హస్తానికి అధోగతి ...



**నల్లబెల్లి, జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలంలోని నారక్కపేట, అర్షణపల్లి, కన్నారావుపేట బిఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీ పరిధి ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది..ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాని మాట్లాడుతూ మార్పు మార్పు అని నమ్మిన ప్రజల ను అడుగడుగునా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ఆరోపించారు రైతు రుణమాఫీ, నెలకు 4000 పెన్షన్లు, మహిళలకు 2500 నగదు, రైతు భరోసా, 24 గంటల విద్యుత్, తులం బంగారం లాంటి మోస పూరిత వాగ్దానాలు చేసి ప్రజలను మభ్య పెట్టారన్నారు మృతి చెందిన రైతు కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భీమా ఎగ్గొట్టి ఆ కుటుంబాలను రోడ్డు పై వేసిందన్నారు.కావున కాంగ్రెస్ ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకతను బిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం చేసి కాంగ్రెస్ ను భూస్థాపితం చేయాలన్నారు . మాజీ ఎంపీపీ కక్కర్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కన్నారావుపేట ఎంపీటీసీ స్థానం తిరిగి బిఆర్ఎస్ ఖాతాలో వేస్తామని వారన్నారు మండల మాజీ పార్టీ అధ్యక్షుడు ఉడుగుల ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ ఎంపిటిసి ,జెడ్పిటిసి ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం బిఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సమావేశంలో నారక్కపేట, అర్షణపల్లి, రాంతీర్థం, ఆర్వయపల్లి, కన్నారావుపేట, శనిగరం, మామి%శీ%డ్లవీరయపల్లి, బుచ్చిరెడ్డిపల్లిప్, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, మాజీ ఉప సర్పంచ్ లు, పార్టీ అనుబంధ సంఘాల బాద్యులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## నూతన విద్యా విధానాలపై శిక్షణ ముగింపు



**వనపర్తి,జూలై 18 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా లోని ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ హెడ్స్ రైజింగ్ ఇండియా అటల్ థింకింగ్ ల్యాబ్ లో సైన్స్ ప్రాజెక్ట్ ల మీద హాండ్స్ ఆన్ ఎక్స్పిరియన్స్, రోబోటిక్ శిక్షణ, నూతన విద్యా విధానాలమీద రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వనపర్తిలో జరిగింది.. ఈ కార్యక్రమం లో జిల్లాలోని 15 ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఇట్స్ రైజింగ్ లో పనిచేయుచున్న ముగ్గురు ఉపాధ్యాయులు లతో పాటు ఇద్దరు భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు,ఒక్కరూ గణితం మొత్తం 45 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ ఏ ఎం ఓ మహానంది,కోర్స్ ఇంచార్జి, జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాసులు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు ఈ కార్యక్రమం లో ప్రైమ్ మినిస్టర్ స్కూల్స్ హెడ్స్ రైజింగ్ఇండియా టీం లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల తోపాటు జిల్లా కోఆర్డినేటర్స్, ఎస్ ఓ శేఖర్ బాలరాముడు, ఇంట్రాక్టివ్ ప్లాంట్ పనెల్స్, జిల్లా ఇంచార్జి శేఖర్, సువర్ణదేవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జూడో సెంటర్‌ను పరిశీలించిన ఎస్ఏఐ అధికారులు

- రికార్డుల పరిశీలన, శిక్షణపై సమీక్ష



**కరీంనగర్, జూలై 18(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ప్రాంతీయ క్రీడా పాఠశాలలోని ఖేలో ఇండియా జూడో సెంటర్‌ను శుక్రవారం ఎస్ఏఐ డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, జిమ్నాస్టిక్ కోచ్ చంద్రశేఖర్ రావు పరిశీలించారు. విద్యార్థుల శిక్షణ, ఖర్చులు, కోచ్‌ల జీతాలపై వివరాలు తెలుసుకొని రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, కోచ్ శ్యామ్, ఇందిరా, విక్రమ్, సాయి, కిస్టయ్యా, పవన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏదుల రేవల్లి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**గోపాల్పేట,జూలై 18 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
25 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రేవల్లి, అనంతపురం, ఏదుల, తీగలపల్లి రోడ్డును వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ రోడ్డు నిర్మాణంతో నాగర్ కర్నూల్, వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు.పలు గ్రామాలను అనుసంధానం చేస్తూ నిర్మించే ఈ రహదారి గ్రామీణ ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వీలైనంత త్వరగా రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.కార్యక్రమంలో రేవల్లి, గోపాల్పేట, ఏదుల మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనం సొమ్ముతో జీతాలు..

# విచ్చలవిడిగా లంచాలు



ఏసీబీ వలలో పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్



ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో తెలంగాణ ఎసిబి రిటైర్డ్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇంజనీర్-ఇన్-చీఫ్ మురళీధర్ రావు



తెలంగాణలోని ఆర్టీఏ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసీబీ దాడులు, లెక్కల్లో చూపని నగదు స్వాధీనం



జీహెచ్ఎంసీలో ఏసీబీ దాడులు ఏఈఈ స్వరూప రూ. 1,20,000 లంచం తీసుకుంటుండగా పట్టు బడ్డారు



జూబ్లీహిల్స్ పోలీస్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న సుధీర్రెడ్డిని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఓ కేసు విషయంలో 50 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు పట్టు బడ్డారు



విద్యుత్ శాఖ డిప్యూటీ ఈఈ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టు బడ్డారు

(మొదటి పేజీ తరువాయి)

బీరువాల్లో నోట్ల కట్టలు, లాకర్లలో నగల గుట్టలు. ఎక్కడికక్కడా రెడ్ హాండ్ గా దొరికిపోతున్నా ఎంతమందికనీ శిక్షపడ్తుంది? అన్ని చోట్లా లంచావతారాలు. అడ్డూ అదుపులేని అక్రమాలు. దొరికుతామనే భయం లేదా? దొరికినా ఏం కాదని ధైర్యంతోనా? సర్కారు ఆఫిస్లో కరప్షన్ కింగ్. ఏసిబీ వాళ్లు వస్తుంటారు, పోతుంటారు. పర్మనెంట్ గా ఉండేది మనమే అన్నట్లుంది. సర్కారు కార్యాలయాల్లో కొన్ని తీరు. రెడ్ హాండెడ్ గా దొరికుతున్న భయపడడం లేదు. పరువు పోయినా పరలేదు. సాహసాలు అస్తే చాల అనట్లే ఉంది లంచావతారాల కకుర్తి. పెద్దపల్లి జిల్లా కల్వసిరాంపుర్ లో తొమ్మిదవేల లంచంతో పంచాయితీ రాజ్ ఏఈ. కేసు నుంచి తప్పించేందుకు ఇరవైదివేలు తీసుకుంటూ గచ్చి బోయలి మహిలా ఏఎస్సై. అరవైదివేలు లంచంతో దొరికిన జహిరబాద్ డిప్యూటీ కలెక్టర్, డిప్యూటీ తాసుందర్. మూసాపె, సర్కిల్ ఆఫీస్ లో సీనియర్ ఆసిస్టెంట్ ట్రాప్. తెలంగాన సరిహద్దు చెక్పస్టులో ఆటీఏ అధికార్ల లంచాల బర్వం. వందల కోట్ల ఆస్తులతో యేద్గచ్చగా అధికార్ల అవినీతి ప్రవాహం. ఇవన్ని వారం పదిరజుల్లోనే ఆ డిపార్ట్మెంట్ ఇడిపార్ట్మెంట్ అనే తేడా లేదు. పనికావాలంటే లంచమివాల్సిందే. లంచం సొమ్ము తీసుకునేకు మధ్యలో దలర్లు, ఎన్నో దొంగదార్లు. జీతంతో సరిపెట్టుకోవడం లేదేవరు. అది ఏదో చిన్నపాటి ఖర్చులకు పనికొస్తుందనే అర్ధిట్లే చూస్తున్నారు. డ్యూటీ ఎక్కినప్పట్నుంచి లంచాల కంచంలో బకాసురులా మేస్తున్నారు. అడిగేవారు లేరా అంటే లేకేమ్ ఏసిబీ కన్ను వేస్తూనే ఉంది. దాడులతో హడలెత్తిస్తున్నది. కాని అవినీతికి అలవాటు పడిన ప్రాణాలు వల్లకింద చేతులు పెట్టునే ఉంటారు. తెలంగానలో అవినీతికి పాల్పడుతున్న అధికారుల పనిపట్టడంలో అవినీతి నిరోదక శాకా ఏడాది దూకుడు ప్రదర్సించింది. తెలంగానలో జనవరి నుంచి జూన్ వరకు అవినీతి నిరోదక శాకా మొత్తం 135 కేసలు నమోదు చేసింది. వీటిలో 86 దాకా కేసులు ట్రాపింగ్ ఏత్సింది. అంటే లంచం తీసుకుంటు ప్రత్యక్షంగా పట్టుబడిన కేసులే. ఆదాయానికి మించే ఆస్తులను సంబందించి 12 కేసులు నమోదు చేసింది ఏసిబీ. ఒక జూన్ లోనే ఏసిబీ 31 కేసులు నమోదు చేసింది. ఆయా కేసుల్లో 125 మంది ప్రభుత్వ ఉద్యోగులతో పాటు 8 మంది అవుట్సోర్సింగ్ ప్రైవేట్ ఉద్యోగులను ఏసిబీ అరెస్టు చేసి జుడీశియల్ రిమాండ్కు తరలించింది. కోట్లు ఆస్తులు జప్తౌతున్నాయి. ఆరు నెలల్లో ఏసిబీ 30 కోట్లు రూపాయలు స్వాధినమ్ చేసుకుంది. ట్రాప్ కేసుల్లో 30 లక్షలు పట్టుకుంది. ఆడియే చెక్పస్టు, సాబ్ రిజిస్ట్రార్ ఆఫిస్లో ఎప్పుడు తలికిచేసినా కలుగులో నుండి కట్టలపాములు బయటకస్తున్నాయి. ఆడియే కార్యాలయాలు అక్రమాల అడ్డాలు గా మారిపోయాయి. ఇందుతో రవాణా సేకా కార్యాలయాలపై దాడును చేస్తునే తాజాగా జిల్లాల సరిహద్దు చెక్పస్టపై ఏసిబీ ఫుల్ ఫోకస్ పెట్టింది.



వేరువేరు దాడుల్లో లంచం తీసుకుంటూ నలుగురు ఉద్యోగులు రెడ్ హ్యాండెడ్గా దొరికారు. మేడ్చల్ జిల్లా తూంకుంట మున్సిపాలిటీలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్తో పాటు, నిర్మల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఇన్‌చార్జి ఆర్ఐ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఏసీబీకి చిక్కారు.

సరిహద్దులనిచ్చి చెక్పస్టపై దాడిలో నిబ్బరపోయిన నిజాలు బయటపడుతున్నాయి. అధికార్ల చేతికి నోట్లు అంటకుడా దాళారులే అక్కడ పనులు చక్కమెడుతున్నారు. అడిగే పని లేకుండా అట్టడబ్బాలో వాహనదార్లు లంచాల సొమ్ము తీసుకొని వెళుతున్నారు. గంజాయివనం లో తులసి మొక్కలు దరకడం కష్టమైపోతుంది. డబ్బిస్తే గాని ఫైల్ కదలదనే అభిప్రాయం బలపడుతుంది. కాళ్లారిగేలాగ తిరగలేక అడిగిన లంచ మూటజెప్పి పనులు చేయించుకునే పరిస్థితి చాలా ప్రభుత్వ సాకాల్లో ఉంది. 2015 లో ఇండియా కరప్షన్ సంస్తా దేశవాతంగా చేసిన సర్వేలో అత్యంత అవినీతి రాజ్యాల జాబితాలో ఐదో సారంలో ఉంది తెలంగానా. మరిపుడు అలాంటి సర్వేపే వస్తే టాప్ 3లో ఉండేలావుంది. ఏసిబీకి దొరికాక కొన్నాళ్లు సస్పెండైన తర్వాత మాములే. ఏళ్ల తరవాడి కోర్టుల్లో అవినీతి కేసులు తేలడంగలేదు. దీనితో దొరికిన ఉద్యోగం మూఢుతుందనే భయం లేకుండా పోతుంది. ఏసిబీ కేసులు ఎదుకుంటున అధికార్లకు విచారణా పూర్తియే దాకా పోస్టింగ్లో పదోన్నతలు ఇవద్దని ఫోరం ఫర్ గూడ్ గవర్ణెంట్ డిమాండ్ చేసంది. ఏసిబీ నమోదు చేసిన కేసుల విచారణలో సీదన్ జాప్యంతో చాలా కేసులు వీగిపోతున్నాయంటుంది ఎఫ్జిజి. అందికే ఏసిబీ కేసుల్లో శిక్షపడుతుందనే భయం అధికార్లకు లేకుండా పోయిందని సిఆంకు ఫోరం లేఖరాసంది. పెద్దపల్లి జిల్లా పంచాయతీ రాజ్ ఏఈ వాణిచపన్నులసాకా డిసిటీవోపై ఏసిబీ కేసులు నమోదై. విచారణ పొరసాగుతుందగానే ఫోకల్ పాయింట్లలో పోస్టింగ్లో పదోన్నతలు పందేరని ఫోరం ఫర్ గూడ్. విచారణ కొనసాగుతుండాగనే, ఫోకల్ పాయింట్లలో పోస్టింగ్లు పదోన్నతులు పొందారని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ తెలిపింది. కేసుల విచారణ



తెలంగాణలోని ఆర్టీఏ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసీబీ దాడులు, లెక్కల్లో చూపని నగదు స్వాధీనం



వికారాబాద్ జిల్లా తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబి) దాడులు కలకలం సృష్టించాయి. రూ.5 లక్షలతో పట్టుబడ్డ సబ్‌కలెక్టర్ కార్యాలయ సిబ్బంది

ఏళ్లు గడిచినా ముందుకెళ్లకపోవడంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు మళ్లీ పోస్టింగ్లు పొందుతున్నారు. అక్కడితో ఆగకుండా ఉద్యోగ జీవితంలో ఏ మచ్చ లేకుండా ప్రమోషన్లు కూడా కొట్టేస్తున్నారు. గతేడాది మే నెలలో కూడా ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రభుత్వానికి ఓ లేఖ రాసింది. గత అయిదేళ్ల కాలంలో అవినీతి అధికారులపై బిజిలెన్స్ అకా 3,366 రిపోర్టను ఇచ్చినా గత ప్రభుత్వంలోనే పెద్దలు తొక్కిపెట్టారని ఆరోపించింది. దీనితో కొత్త కేసులు పట్టుకోవడం తో పాటు పాత కేసుల దుమ్ముదులపాల్సి ఉంది.

# గోల్డెన్ టెంపుల్ పేల్చివేస్తామని బెదిరింపు మెయిల్స్..

## సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అరెస్టు



**అమృత్‌సర్** జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):
పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో ఉన్న స్వర్ణ దేవాలయాన్ని పేల్చివేస్తామంటూ వస్తున్న బెదిరింపులకు చెందిన కేసులో పోలీసులు ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను అరెస్టు చేశారు. బెదిరింపు ఈమెయిల్స్ చేసిన అనుమానితుడిని శుభం దూబేగా గుర్తించారు. అతని స్వస్థలం ఫరిదాబాద్. పోలీసు కమీషనర్ గురుప్రీత్ సింగ్ బుల్లార్ దీనిపై ప్రకటన చేశారు. పాక్షికంగా సక్సెస్ సాధించినట్లు ఆయన చెప్పారు. ప్రశ్నించే నిమిత్తం అతన్ని కస్టడీలోకి తీసుకున్నట్లు కమీషన్ వెల్లడించారు. దూబేకు చెందిన ల్యాప్‌టాప్, మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. జూలై 14వ తేదీ నుంచి శిరోమని గురుద్వారా ప్రబందక్ కమిటీకి ఆరు సార్లు బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. గోల్డెన్ టెంపుల్‌ను పేల్చివేస్తామని బెదిరించారు. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను పెంచారు. ఈ కేసు విచారణ కేంద్ర దర్యాప్తు సంస్థలు కూడా భాగస్వామ్యమైనట్లు బుల్లార్ తెలిపారు. కొన్ని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుమానితుడికి లింకు ఉన్నట్లు తెలుస్తోంది.

# ఆ డీల్ తర్వాత తగ్గనున్న స్కాచ్ విస్కీ ధరలు..



**న్యూఢిల్లీ** జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):
విదేశాల నుంచి వచ్చే స్కాచ్ విస్కీ ధరలు తగ్గనున్నాయి. త్వరలో భారత్, బ్రిటన్ మధ్య ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్(ఎఫ్‌టీఏ) జరగనున్నది. ఆ ఒప్పందం తర్వాత విస్కీ ధరలు తగ్గే ఛాన్సు ఉన్నది. స్కాచ్ విస్కీపై ఉన్న సుంకాన్ని తగ్గించనున్నారు. తక్షణమే 150 శాతం నుంచి 75 శాతానికి సుంకాన్ని తగ్గించనున్నారు. ఆ తర్వాత రాబోయే పదేళ్లలో ఆ సుంకం మరో 40 శాతం తగ్గుతుందని తెలుస్తోంది. ఈనెలలో లండన్‌లో జరగనున్న భేటీలో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ జరనున్నది. ట్రేడ్ ఒప్పందం విప్లవాత్మక మార్పు తెస్తుందని స్కాచ్ విస్కీ అసోసియేషన్ పేర్కొన్నది. దీని ద్వారా రానున్న అయిదేళ్లలో 11 వేల కోట్ల వ్యాపారం జరిగే ఛాన్సు ఉన్నది. బ్రిటన్, భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం.. స్కాచ్ విస్కీ ఎగుమతుల్లో అతిపెద్ద మార్కెట్‌గా మారనున్నట్లు స్కాచ్ విస్కీ అసోసియేషన్ సీఈవో మార్క్ కెంట్ తెలిపారు.

# సైన్యం అమ్ములపొదిలోకి 'షేర్ ' తుపాకీలు




**న్యూఢిల్లీ** జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):
భారత ఆయుధ సంపత్తిలోకి అత్యాధునిక 'షేర్' తుపాకీలు సమకూరనున్నాయి. లాష్నికోవ్ సిరీస్‌లో అత్యాధునికమైన ఎకె-203 రైఫిళ్లనే తయారీ సంస్థ 'షేర్' పేరుతో అందజేస్తోంది. నిమిషానికి 700 రౌండ్లు ఫైర్ చేయగల సామర్థ్యం ఈ రైఫిళ్లకుంటుంది. అలాగే 800 మీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలుగుతుంది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేథిలో భారత్-రష్యా భాగస్వామ్యంతో ఏర్పాటైన ఇండో-రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఆర్ఆర్‌పిఎల్) సంస్థ వీటిని తయారుచేస్తోంది. వాస్తవానికి రూ.5,200 కోట్ల కాంట్రాక్టులో భాగంగా 2032 అక్టోబరు నాటికి 6,01,427 ఎకె-203 రైఫిళ్లను అందజేయాల్సి ఉంది. కానీ, అనుకున్న సమయానికి కంటే ముందుగానే వీటిని అందజేస్తున్నామని ఐఆర్ఆర్‌పిఎల్ సిఇఒ-మేనేజింగ్ డైరెక్టర్ మేజర్ జనరల్ ఎస్‌కె శర్మ వెల్లడించారు. 'ఇప్పటికే దాదాపు 48 వేల రైఫిళ్లను ఇచ్చేశాం. రెండు నుంచి మూడు వారాల్లోగా మరో 7 వేల రైఫిళ్లు అందజేస్తాం. డిసెంబరు నాటికి 15 వేల రైఫిళ్లు అదనంగా ఇస్తాం" అని ఆయన వెల్లడించారు. ఏకే-47, ఏకే-57తో పోల్చుకుంటే ఈ 'షేర్' తుపాకీలు అత్యాధునికమైనవి. కొన్ని దశాబ్దాలుగా సాయుధ దళాలు ప్రముఖంగా వినియోగించే ఇన్సాస్ రైఫిళ్ల స్థానంలో ఆర్మీ వీటి వినియోగం పెంచనుంది. ఇన్సాస్ రైఫిల్ కాలిబర్ 5.62 ఎంఎం కాగా.. 7.62 ఎంఎం కాలిబర్‌తో వీటిని రూపకల్పన చేశారు.

# తప్పు పిల్లలదా? లేక తల్లిదండ్రులదా..?







రెండు రోజులు చదువుకోలేదని ఒత్తిడికి లోనై ప్రాణం తీసుకున్న ఓ విద్యార్థి వార్తను చదివాం. మరుసటి రోజే మరో చిన్నారి ర్యాంక్ రాలేదని ఆత్మహత్య చేసుకున్న వార్త దు:ఖానికి గురిచేసింది. ఇలా ఒకటి కాక, రెండు కాక ప్రతి సంవత్సరం వందలాదిమందికీ విద్యా ఒత్తిడి ప్రాణాంతకం అవుతోంది. మరి దీనికి బాధ్యత ఎవరిది?వెంటనే అందరి చూపు కార్పొరేట్ కాలేజీలపై పడుతుంది. విద్యను వ్యాపారంగా మలిచిన యాజమాన్యాలపై కోపం, విమర్శలు వెల్లువెత్తుతాయి. కానీ ఇదంతా చూసి నవ్వొస్తుంది!ఎందుకంటే కార్పొరేట్ స్కూళ్లకన్నా ముందుగా పిల్లలపై తట్టే ఒత్తిడి ఇంట్లో నుంచే మొదలవుతుంది.

పిల్లల పుట్టుక నుంచే
"నన్ను చూసేలా ఎదగాలి",
"మన ఫ్యామిలీ పేరెత్తగానే గర్వపడాలి",
"ఐఐటీ కాని, మెడికల్ కాని అదే మార్గం" అని తల్లిదండ్రులు నిర్ణయిస్తారు.

పిల్లలు ఏమి కావాలనుకుంటున్నారో తెలుసుకోవాలని కూడా ఎప్పుడూ ఆసక్తి చూపరు. రాత్రి బడి, రెసిడెన్షియల్ స్కూల్, కోచింగ్ సెంటర్లు ఇవే పిల్లల లోకం. వాళ్ల మనసు ఏడుస్తుంటే, మనం మాత్రం "నీ భవిష్యత్తు కోసం చేస్తున్నాం" అంటూ మాటలతో భరోసానిస్తున్నామంటూ భ్రమ పడుతుంటాం.

**❐ ఒకసారి తలచుకుని చూడండి**

వారు చెబుతారు ..రూమ్ బాలేదు, ఫుడ్ తినలేకపోతున్నాం, వార్డెన్ దుర్వహంగా ప్రవర్తిస్తున్నాడు.
మీరు చెబుతారు.... "మా ఖర్చే చూడండి! ఇది నిన్ను పెద్దవాడిచేయడానికి చేస్తున్న ధర్మం!"

వాళ్లకు తెలియదు... ఈ ధర్మం వాళ్లపై వేసే మానసిక సంకెళ్లు ఏ స్థాయిలో బాధిస్తాయో.
పరీక్షలో తక్కువ మార్కులు వచ్చినా తిట్లు, విజయవంతమైతేనే ప్రేమ చూపించడం.. తలిదండంగా మారిన తల్లిదండ్రుల ప్రేమగా ఉంటుంది. ఒకప్పుడు పిల్లలు ఆనందంగా బడికి వెళ్లేవారు. ఇప్పుడు పరీక్షల భయంతో, ర్యాంకుల దెబ్బతో బతకలేని స్థితికి చేరుతున్నారు.

**❐ ఇది విద్యా వ్యవస్థ వైఫల్యమే కాదు - తల్లిదండ్రుల దృష్టి లోపం.**

తల్లిదండ్రుల ప్రేమ పేరుతో పిల్లల వ్యక్తిత్వాన్ని నలిపేస్తే వాళ్లు ఎలా ఎదుగుతారు?
పిల్లల్లో ప్రతి ఒక్కరిలోనూ ఓ ప్రత్యేకత ఉంటుంది. అది కళ కావొచ్చు, క్రీడ కావొచ్చు, సైన్స్ కావొచ్చు. అది తెలుసుకోవాలంటే పిల్లలతో మాట్లాడాలి. వినాలి. అర్థం చేసుకోవాలి. ప్రోత్సహించాలి.

**బలవంతంగా చదివించడం కాదు - అభిరుచి ప్రేరణతో చదువించడం అవసరం.**
**పిల్లలకు పంజరం అవసరం కాదు - పరిధి లేని ఆకాశం కావాలి.**
**తల్లిదండ్రులు ప్రేమగా మారాలే గానీ, ప్రాజెక్ట్ మేనేజర్‌లా కాకూడదు.**
**పిల్లలకంటే ముందు మనం మారాలి. పిల్లల భవిష్యత్తును దోపిడీ చేయకుండా..వాళ్ల కలలకు తోడు నిలవాలి.**

**❐ ఒత్తిడికి కారణం చదువా? కాలేజీయా? సమాజమా?**

నిజం చెప్పాలంటే - పిల్లల జీవితాలను అర్థం చేసుకోలేకపోయే తల్లిదండ్రులే అసలైన బాధ్యులు. ఇప్పటికైనా ఆత్మవిశ్లేషణ అవసరం. తల్లిదండ్రుల ప్రేమ ఒత్తిడిగా మారకూడదు. పిల్లల అభిరుచులు గుర్తించి ప్రోత్సహించాలే కానీ - తమ కలలను అమలు చేయడానికి వాళ్లను బలవంతం చేయకూడదు. వాళ్ల జీవితాన్ని వారు తీర్చిదిద్దుకునే స్వేచ్ఛనివ్వండి అప్పుడే జీవితాలు వెలుగుతాయి. సమాజం ఎదుగుతుంది. దేశం బలపడుతుంది.



# ఉచిత విద్యుత్, కోటి ఉద్యోగాలు కల్పిస్తానన్న నితిష్ కుమార్

**మోతిహారి (బీహార్) జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రధాని నరేంద్ర మోడీ బీహార్‌లోని మోతిహారిలో నాలుగు కొత్త అమృత్ భారత్ రైళ్లను జెండా ఊపి ప్రారంభించారు. దీనితోపాటుగా 7,200 కోట్లకు పైగా పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఆ రాష్ట్ర ప్రజలకు కొన్ని కీలక హామీలను ప్రకటించారు. ఈసారి ఎన్నికల్లో గెలిచి.. అధికారంలోకి వస్తే.. ఉచిత విద్యుత్ ఇస్తామని.. వచ్చే ఐదేళ్లలో యువతకు కోటి ఉద్యోగాలు కల్పిస్తామని నితీష్ హామీ ఇచ్చారు. ప్రజలకు ప్రయోజనం చేకూర్చే 430 కొత్త పథకాలకు



రాష్ట్ర ప్రభుత్వం 50 వేల కోట్లు ఆమోదించిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాగా, సభలో నితీష్ కుమార్ మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ లేదు. పాట్నాలో కూడా కేవలం ఎనిమిది గంటలు మాత్రమే విద్యుత్ ఉండేది. వినియోగదారులు తమ విద్యుత్ బిల్లుల కోసం ఎక్కువ మొత్తంలో డబ్బు చెల్లించేవారు. అందుకే వినియోగదారులను దృష్టిలో ఉంచుకుని.. మేము ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నాము. ఈ విషయంపై ఈరోజే కేబినెట్ సమావేశం నిర్వహించి ఓ నిర్ణయం తీసుకుంటాము' అని ఆయన అన్నారు. ఇక ఇప్పటికే 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను యువతకు ఇచ్చాము. యువతకు ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తున్నాము. రాబోయే ఐదు సంవత్సరాలలో కోటి మంది యువతకు ఉద్యోగాలు కల్పించాలని మేము నిర్ణయించుకుంటాము అని ఆయన అన్నారు.

# బెంగుళూరులో 40 ప్రైవేటు స్కూళ్లకు బాంబు బెదిరింపులు

**బెంగుళూరు** జూలై 18(నీలగిరి ఎక్స్ ప్రెస్):
ఢిల్లీ తరహాలోనే బెంగుళూరులోని స్కూళ్ల కు కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. సిటీలోని సుమారు 40 ప్రైవేటు స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు పోలీసులు వెల్లడించాయి. ఆర్‌ఆర్ నగర్‌తో పాటు కేన్‌గిరిలో ఉన్న స్కూళ్లకు కూడా బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. బెదిరింపు మెయిల్స్ రావడంతో విద్యార్థులు, పేరెంట్స్ ఆందోళనకు గురయ్యారు. పోలీసులు తక్షనమే స్కూళ్ల వద్ద తనిఖీ బృందాలను ఏర్పాటు చేశారు. ఢిల్లీలో కూడా 20 స్కూళ్లకు బాంబు బెదిరింపు మెయిల్స్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

